

# సంస్కార సమేత రెడ్డి నాయుడు

(నవల)

వారణాసి భానుమూర్తి రావు

# మొదటి భాగం (1)

## అది రెడ్డి వారి పల్లి

అది రాయలసీమలో బాహుదా నది ఒడ్డున ఉత్తరం వైపున్న ఒక కుగ్రామం. పచ్చని పంటలతో కళకళ లాడుతూ ఉన్న సౌభాగ్య సీమ. రాజశేఖరరెడ్డి గారు అక్కడ పెద్ద భూస్వామి. ఆ ఊరులో అతను చెప్పిందే వేదం. అతని మాటే చెల్లు. అలా అని అహంకారం ఏమాత్రం లేని వాడు. ప్రజల్లో నాలుకలా మెలిగే మంచి మనిషి. దయార్ద్ర హృదయుడు. కట్టు బొట్టుతో తెలుగు తనం ఉట్టి పడే భోళా మనిషి. రెడ్డి గారి తాత ముత్తాతలు కట్టించిన భద్ర కాళీ గుడిలో పూజలు జరుగుతున్నాయి. ఆ రోజు రాజ శేఖర రెడ్డి గారి పుట్టిన దినం. ఊరు ఊరంతా కదిలి వచ్చింది. ఆ రోజు అన్నదానం గూడా ఉంది ఊర్లోని జనాల కందరికి. అర్చన చేయిస్తున్నారు రెడ్డిగారు. నూతన పట్టు వస్త్రాలతో, తల మీద పాగాతో తళతళమని మెరిసిపోతున్నాడు. "మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరముద్దిస్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞేయ ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, అస్మిన్ దేశే, అస్మిన్ రాష్ట్రే, అస్మిన్ క్షేత్రే, అస్మిన్ గ్రామే, మేరోర్దక్షిణదిగ్భాగే, కృష్ణా- కావేరి మధ్య ప్రదేశే... అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన... సంవత్సరే ...అయనే... ఋతౌ... మాసే... పక్షే... తిథౌ... వాసరే శుభయోగే, శుభకరణే. ఏవం గుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథౌ, శ్రీమాన్... "అయ్యా... తమరి నామం... గోత్రం..." అర్చక స్వాములు మంత్రాన్ని ఆపుతూ అడిగాడు.

"జయ రామ నాయుడు... కౌశిక గోత్రం" అని నవ్వుతూ చెప్పాడు రెడ్డిగారు. అందరూ ఆశ్చర్య పోయ్యారు.

"ఊ...కానియ్యండి స్వామీ!"

ఎవ్వరూ మాట్లాడడానికి, అడగడానికి సాహసించ లేదు. కౌశిక గోత్రోద్భ్యవస్య... శ్రీ మాన్ జయ రామ నాయుడు నామ ధేయస్య... ధర్మపత్ని సమేతస్య... ఆయురారోగ్య

# ఆరవ భాగం (6)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ రెండు గ్రామాలకు నాలుగు మైళ్ళ దూరంలో ఉంటుంది మహల్ అనే టౌన్ లో. బాహుదా నదిని దాటుకొని పోవాలి మహల్ కి పోవాలంటే. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ ఉన్నత పాఠశాల లోనే చదువు కోవాలి. ఉన్న గ్రామాల్లో ఐదవ తరగతి వరకే ఉంది. అదీ ఏకో పాధ్యాయుడు ఉన్న ప్రాథమిక పాఠశాల. చాలా మంది ఆర్థిక పరిస్థితుల వల్ల పదవ తరగతి వరకు చదివి మానేస్తారు. ఇంకా బీదవారు గ్రామంలో ఉన్న ఐదవ తరగతి వరకే చదివి మానేస్తారు. మహల్ లో ఉన్న స్కూల్లో రాజశేఖర్ రెడ్డి ఒకే కొడుకు అశోక్ రెడ్డి, జయరామ నాయుడు పెద్ద కొడుకు సుధాకర్ నాయుడు పదవ తరగతిలో చదువుతున్నారు.

సుధాకర్ అశోక్ కంటే ఒక్క సంవత్సరం పెద్దయినా ఎనిమిదవ తరగతిలో బోల్తా పడ్డాడు. అసలు పరీక్షలే వ్రాయలేదు. అందుకే అశోక్ తో చదవవలసి వచ్చింది. అన్నదమ్ములకిద్దరికి చదువు మీద ధ్యాస లేదు. ఏదో పదవ తరగతి వరకు లాగించాలని అనుకొన్నారు.

నాయుడు గారి చిన్న కొడుకు దివాకర్ నాయుడు, కూతురు రమా నాయుడు తొమ్మిదో తరగతిలో చదువుతున్నారు. దివాకర్ ఒకసారి తొమ్మిదో తరగతి ఫైల్ అయి పోవడం వల్ల రమతో ఒకే క్లాసులో చదవవలసి వచ్చింది. ఇది తనకు చాలా అవమాన భారంగా తోచేది.

స్కూలు గంట గణ గణ మని కొట్టాడు స్కూలు ప్యూన్...

అందరూ అసెంబ్లీ గ్రౌండ్ కి చేరుకొని ప్రార్థనా గీతం పాడారు. హెడ్ మాస్టర్ ఏదో కొన్ని నైతిక విలువలు గురించి ఉపన్యాసమిచ్చారు.

జన గణ మణ అయిన తర్వాత ఎవరెవరి క్లాసు రూముల్లోకి వారు వెళ్ళారు.

క్లాసుకు వెడుతున్న అశోక్ రెడ్డిని చూసి నవ్వింది రమ.

"రమ... బాగున్నావా?" అశోక్ రెడ్డి రమను చూస్తూ అన్నాడు.

# ఏడవ భాగం(7)

ఒకరోజు లెక్కల మాస్టరు క్లాసు జరుగుతోంది. అశోక్ రెడ్డికి లెక్కలు బాగా వచ్చు. ఏది చెప్పినా వెంటనే నేర్చుకొంటాడు. అంతకు ముందు రోజు బారు వడ్డీ, చక్ర వడ్డి గురించి విపులంగా వివరించారు మాస్టారు. ఈ రోజు కొన్ని లెక్కలు చెయ్యాలి. కొన్ని విద్యార్థులతోనే బ్లాక్ బోర్డ్ మీద చాక్ పీస్ తో లెక్కల్ని సాల్వ్ చెయ్యమన్నాడు.

"పిల్లలూ... నిన్న మనం బారు వడ్డి, చక్ర వడ్డి గురించి నేర్చుకొన్నాం గదా? అసలు వడ్డీ అంటే ఏమిటి?" అని ఒక పిల్లవాడ్ని అడిగాడు మాస్టారు.

"వడ్డి అనగా కొంత సొమ్మును అప్పుగా తీసుకొని దానికి చెల్లించే ప్రతిఫలాన్ని వడ్డీ అంటారు"

"కరెక్ట్.. బారు వడ్డీ అంటే ఏమిటి?"

"సాధారణ వడ్డీ.. వడ్డీని తీసు కొన్న అప్పు మీద అనుకొన్న రేటు ప్రకారం ఆ నిర్ణీత కాలానికి వడ్డీని చెల్లించే పద్ధతి." అని ఇంకొక కుర్రాడు చెప్పాడు

"అశోక్... నువ్వు చక్ర వడ్డీ అంటే ఏమిటో చెప్పగలవా?

"వడ్డీ పై వడ్డిని లెక్కకట్టే విధానాన్ని చక్ర వడ్డీ అంటారు" అంటూ తనే వాటి ఫార్ములాలను గూడా చెప్పాడు.

బారు వడ్డి.. చక్ర వడ్డి ఫార్ములాలను చక్కగా బోర్డు మీద వివరించాడు.

"అశోక్ చూశారా? ఎంత చక్కగా వివరిస్తున్నాడో?" అని అన్నాడు గణితం మాస్టారు.

"సుధాకర్... ఈ లెక్క ఒక్కటి ఇస్తాను... చెయ్య గలవా?" అని సుధాకర్ కేసి అడిగాడు సార్.

"అలాగే సార్" సుధాకర్ బోర్డు దగ్గరకు వచ్చాడు.

# తొమ్మిదవ భాగం (9)

జనవరి నెల వచ్చిందంటే సంక్రాంతి పండుగ సంబరాలు ఎక్కువవుతాయి. సంక్రాంతి లేదా సంక్రమణం అంటే మారడం అని అర్థం. సూర్యుడు మేషాది ద్వాదశ రాశులలో వరసగా పూర్వరాశి నుండి ఉత్తరరాశి లోకి ప్రవేశించడమే సంక్రాంతి. అందువలన సంవత్సరానికి పండ్రెండు సంక్రాంతులు వుంటాయి. పుష్యమాసంలో హేమంతఋతువులో అతిచల్లని గాలులు, మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే మకర సంక్రాంతికి ఏంతో ప్రాముఖ్యత ఉంది. జనవరి నెలలో వస్తుంది.మకర సంక్రాంతి రోజున సూర్యుడు ఉత్తరాయణం లో అడుగుపెడతాడు. ఈ రోజు నుండే స్వర్గద్వారాలు తెరచి ఉంటాయని పురాణాలు తెలుపుతున్నాయి.

వరిధాన్యం... కందులు..పెసలు.. చెనిక్కాయలు... ఎక్కడచూసినా అవే.. పంటలు బాగా పండితే ఇంట్లో...గాదెల్లో..మూటల మూటలు ధాన్యం పడి ఉంటుంది. చాలా మంది రైతులు మంచి రేటు వచ్చేదాక ఇళ్ళళ్ళో దాచుకొంటారు. కొందరు కాగుల్లో... గెరిసల్లో దాచుకొంటారు. అమ్మగా మిగిలిన ధాన్యాన్ని గూడా ఇళ్ళళ్ళోనే దాచు కొంటారు. చెరకు పంటలు వేసిన వాళ్ళకు ఇల్లంతా బెల్లం చెక్కలే పెట్టుకొంటారు. లక్కిళ్ళ బెల్లం ఎంత కావాలంటే అంత తినొచ్చు తోటల దగ్గర గానుగ ఆడేటప్పుడు. పోతే ఒక పెద్ద పెనాన్ని కట్టెల గాడి పొయ్యి మీద బెట్టి మంట పెట్టి చెరకు నీళ్ళు ఆ పెనం నిండా పోస్తారు. సలసలమని కాగినాక నీళ్ళు ఘనీభవించి బెల్లం తీగలుగా మారుతుంది. ఆ బెల్లం తీగల్నే లక్కిళ్ళ బెల్లం అంటారు. అది తినడానికి ఎంతో రుచిగా ఉంటుంది.

సంక్రాంతితో మొదలయ్యే సంబరాలు శివరాత్రి తిరనాల వరకూ ఉంటుంది. అప్పుడు రైతులకు పెద్దగా పనులుండవు గాబట్టి... ఆటపాటల్లొ... జల్సాలల్లో మునిగి తేలతారు.

ఈ నెలలోనే ఎక్కడ నుండో వస్తారు సంచార జాతులు. పూసలమ్ముకొనే వాళ్ళు, తెల్లవారు జామున వచ్చే బుడబుక్కల వాళ్ళు, హరి దాసులు, గంగిరెద్దుల వాళ్ళు,

# పదవ భాగం (10)

రెండు గ్రామాల్లోనూ శివరాత్రి తరువాత ఉగాది లేదా శ్రీ రామనవమి రోజు వరకు మహా భారత నాటకాలు అడుతారు. ఒక్క సంవత్సరం జయరామ నాయుడు పల్లెలో జరిగితే, ఇంకొక సంవత్సరం రాజశేఖర రెడ్డి పల్లెలో జరుగుతుంది. ఆ ఉత్సవాలకు  అధ్యక్షులుగా వీరే ఉంటారు. ధన, వస్తు సహాయం గాకుండా మందీ మార్బలాన్ని గూడా ధారాళంగా ఇస్తారు. ఊర్లో ఉన్న సన్న కారు రైతులు, రైతు కూలీలు, మిగతా కులస్థులు  గూడా తమకు తోచినంత సహాయం చేస్తారు..

ఈ సారి భారతం నాయుడు గారి పల్లెలో జరుగుతున్నది. రెడ్డి గారి కుటుంబానికి, మునసబు, కరణం, దివాన్లు, ఇంకా ప్రముఖుల కుటుంబాలకు అసౌకర్యం గాకుండా అన్నింటినీ చూడమని పనులను పురమాయించాడు జయ రామ నాయుడు. ఈ సారి భారతం కు బయట నుండి నటులను తీసుకొస్తున్నారు గాబట్టి వారి వంట, ఇంటి సదుపాయాలన్నీ చక్కగా చూసుకొన్నారు నాయుడు గారు.

నాయుడు గారి  పల్లెలో భారతం విశాలమైన పోలేరమ్మ గుడి దగ్గరే జరుగుతుంది. రాత్రి పది గంటలకు ప్రారంభ మయితే, తెల్ల వారి వరకూ భారతం నాటకం జరుగుతూనే ఉంటుంది. మంచాలు, చాపలు, విసన కర్రలు, ఫలారాలు, నీళ్ళు తెచ్చుకొని కూర్చొంటారు. పిల్లా జెల్ల, ముసలీ ముతకా అందరూ భారతం చూడాల్సిందే! ఇప్పుడు మహా భారతం నాటకం రాయల సీమ పల్లెల్లో ఎలా జరుగుతుందో చూద్దాము.

మహాభారత నాటకాల సందర్భంగా భారతం అనే వీధి నాటకం 18 రోజులు బహిరంగ ప్రదేశాలలో ప్రేక్షకుల నుండి ప్రత్యేక చెల్లింపు లేకుండా కళాకారులు చేసే రంగస్థల ప్రదర్శన. ఈ ప్రదర్శనకారులు ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ఉన్న జనసమూహం గల ప్రాంతాలలో ప్రదర్శనలిస్తుంటారు. వీధినాటకాలలో ప్రదర్శించే కళాకారులు ఏదైనా రంగస్థల సంస్థలకు చెందినవారు కానీ, లేదా వారి ప్రదర్శనలను పలువురికి చూపాలనే ఔత్సాహిక కళాకారులు గానీ ఉంటారు. పల్లెల్లో ప్రజలు వినోదార్థం వీధి నాటకాలు వేసే వారు. ముఖ్యంగా భారతంలో ప్రధాన ఘట్టాలను ఆడే వారు. వేష ధారణతో, పాటలతో, హావ భావాలతో సాగే ఇటువంటి వీధి నాటకాలు ప్రజలనెంతో అలరించేవి. నాటక ప్రక్రియల్లో వీధి నాటకం ఒకటి.

# పదమూడవ భాగం (13)

ఇదే అదను అనుకొని రెండు వర్గాలు తయారయ్యాయి రెండు గ్రామాల్లోనూ.. నాయుడు గారి వర్గం.. రెడ్డి గారి వర్గం. కొందరు నాయుడు గారి పిల్లలు చేసింది తప్పు అంటే, ఇంకొందరు రెడ్డి గారి కొడుకు చేసింది తప్పు అన్నారు.

ఇంత వరకు రెండు గ్రామాల ప్రజలు ఎలాంటి వైషమ్యాలు లేకుండా బ్రతికారు. ఒక్కరంటే ఒక్కరికి మక్కువ. రాజ శేఖర రెడ్డి తండ్రి గారు వీర శేఖర రెడ్డి గారు, జయరామ నాయుడు గారి తండ్రి రెడ్డప్ప నాయుడు గారి కాలం నుండి పొరపొచ్చాలు లేకుండా రెండు పల్లెల్లో జీవించినారు.

పెద్దోళ్ళు కథల్లా చెబుతా ఉంటారు వారి జీవిత విశేషాల గురించి.ఇప్పుడు గూడా వారి సమాధులు అలాగే ఉన్నాయి చెక్కు చెదర కుండా..పండగలకు..పెద్దోళ్ళ పండక్కి.. జాతరలకు.. బోనాలకు ఇప్పుడు గూడా జనాలు వెళ్ళి టెంకాయలు కొట్టి వారికి పూజలు చేస్తారు.

అలాంటి పల్లెల్లో అనుకోని ఈ ఉపద్రవం ముంచుకొచ్చింది. మధ్యలో చిచ్చులు రేపే వాళ్ళు, అబద్దాలు చెప్పి పబ్బం గడుపు కొనే వాళ్ళు ఎక్కువ అయ్యారు.రెడ్డి గారి వర్గం వాళ్ళు ఏమి మాట్లాడుకొంటున్నారో కొందరు నాయుడు గారికి చేర వేస్తున్నారు. అలాగే నాయుడు గారి వర్గం ఏమి మాట్లాడు కొంటున్నారో, రెడ్డి గారికి చేర వేస్తున్నారు. వారిరువురి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మంటోంది ఆ వాతావరణం. ఎక్కడి కెళ్ళినా రెడ్డి...నాయుడ్ల కొట్లాటలు... పోరాటం గురించే మాట్లాడు కొంటున్నారు పదిమంది గుంపు చేరితే!. ఆ రాత్రి దండోరా వేశారు. రేపటి నుండి కాలువ పనులు ఉంటాయాహో...వాళ్ళ వాళ్ళ పొలాలకు నీళ్ళు పట్టుకోవడానికి రావాలహో..అని తోలు పలకలు కొట్టుకొంటూ దండోరా అతను వెళ్ళిపొయ్యాడు.

తెల్లవారి అందరూ కాలువ దగ్గరికి వచ్చారు. మొన్న రెండు మూడు రోజులు పడిన వానకు నీరు బాగా పారుతోంది. ఈ సారి నాయుడు గారు..రెడ్డి గారు రాలేదు... వాళ్ళ మనుషులు వచ్చారు. ఇంకా కొన్ని కొత్త ముహాలు నాయుడు గారి బృందంలో కనబడినాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Samskara+Sameta+Reddy+Naidu](http://kinige.com/book/Samskara+Sameta+Reddy+Naidu)**

* * *